TELTEL12349

# మన సాక్షి

గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

విలేకరులకు ఇదే మా ఆహ్వానం

అనతి కాలంలోనే విశేష ఆదరణ పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న మన సాక్షి గొంతుక తెలుగు దినపత్రిక అతి త్వరలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేరుయ్యేందుకు సుముహూర్తం సిద్ధమయ్యింది. తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా అనుభవం, ఆసక్తి కలిగిన విలేకరులకు ఇదే మా ఆహ్వానం.

చీఫ్ ఎడిటర్ : చింతల మధుకృష్ణ

7095686969

ఎడిటర్ : గుండ రాజు

96763 33440




RNI: TELTEL12349

మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 1 సంచిక : 85 15- 6 - 2024 శనివారం పేజీలు : 6 వెల.4/-



### పెద్ద ఎత్తున అక్రమాలు చేశారు..

మాజీ మంత్రి రోజా.. శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి కలిసి ₹ 100 కోట్లకుపై అవకతవకలకు పాల్పడ్డారని, ఈ విషయంపై వీరి ఇద్దరితో పాటు అన్ని జిల్లాల డీఎస్ డీవోలపై విచారణ జరిపించాలని సీఐడీ విభాగం డీజీపీకి మనవి చేశామని ప్రసాద్ చెప్పారు. అన్ని జిల్లాల క్రీడాశాఖ అధికారులను విచారణ చేసి వివరాలు సేకరించాలని సీఐడీకి మనవి చేశామని ఆర్డీ ప్రసాద్ అన్నారు. ఈ సమావేశంలో మోడరన్ ఖోఖో సంఘం అధ్యక్షుడు రత్తుల అప్పలస్వామి, టెన్నిస్ బాల్ క్రికెట్ సంఘం సంయుక్త కార్యదర్శి ఆర్. బాబు నాయక్, కృష్ణా జిల్లా కబడ్డీ సంఘం మాజీ కార్యదర్శి కేవీ నాంచారయ్య పాల్గొన్నారు.

# ₹100 కోట్ల గోల్‌మాల్

## మాజీ మంత్రి రోజాపై క్రీడా సంఘాల ఫిర్యాదు

- శాప్ చైర్మన్ బైరెడ్డికి భాగస్వామ్యం
- డీఎఫ్‌వోలపైనా విచారణ జరపాలి
- సీఐడీకి ఫిర్యాదు చేసిన ఆట్యాపాట్యా సీఈవో




విజయవాడ

ఏపీ మాజీ మంత్రి, సినీనటి ఆర్‌కే రోజాపై కృష్ణజిల్లా క్రీడాసంఘాలు తీవ్ర ఆరోపణలు చేశాయి. ఆడుదాం ఆంధ్రా, సీఎం కప్ టోర్నీల్లో అవినీతి, అక్రమాలు జరిగా యని, వీటిపై తాము ఎంత చెప్పినా అప్పటి ప్రభుత్వం పట్టించుకోలేదని క్రీడాసంఘాలప్రతినిధులుఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ క్రమంలో మాజీ మంత్రి రోజాపై సీఐడీకి ఫిర్యాదు చేశారు. దీంతో వైసీపీ నాయకులు ఉలిక్కిపడ్డారు. రోజా మంత్రిగా పని చేసిన సమయంలో దాదాపు ₹ 100 కోట్ల మేరకు గోల్ మాల్ జరిగిందని, దానిపై విచారణ జరిపించాలని సీఐడీకి ఫిర్యాదు చేశారు. రోజా మీద సీఐడీకి ఫిర్యాదు చెయ్యడంతో నగిరిలోని ఆమె వ్యతిరేక సంతోషం వ్యక్తం చేస్తోంది.

### బైరెడ్డిపైనా ఫిర్యాదు..

వైసీపీ ప్రభుత్వంలో ఆర్ కే రోజా క్రీడల శాఖ మంత్రిగా ఉన్నారు. ఆ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ శాప్ చైర్మన్‌గా బైరెడ్డి సిద్దార్థరెడ్డి పని చేశారు. ఆడుదాం ఆంధ్రా, సీఎం కప్ పేరుతో ఏపీలోని అన్ని జిల్లా కేంద్రాలు, పట్టణాలు, నగరాలు, గ్రామీణ ప్రాంతాల్లో పలు క్రీడా పోటీలు జరిగాయి. ఆడుదాం ఆంధ్రా, సీఎం కప్ క్రీడల పోటీలు సుమారు ₹ 100 కోట్ల అక్రమాలు జరిగాయని, వాటిపైన విచారణ జరిపించాలని అట్యా -పాట్యా సంఘం సీఈవో ఆర్డీ ప్రసాద్ తదితరులు ఆంధ్రప్రదేశ్ సీఐడీ ఉన్నతాధికారికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీ ప్రసాద్ విజయవాడలో విలేకరులతో మాట్లాడుతూ.. మాజీ మంత్రి రోజా, శాప్ మాజీ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థ రెడ్డి మీద పలు ఆరోపణలు చేశారు.



# మిన్నంటిన రోదనలు

- కువైట్‌లో ఈ నెల 12న ఘోర అగ్నిప్రమాదం
- ప్రమాదంలో మరణించిన 45 మంది భారతీయులు
- మృతదేహాలను కొచ్చికి తీసుకువచ్చిన ప్రత్యేక ఐఏఎఫ్ విమానం
- మృతుల్లో కేరళకు చెందిన వారే 23 మంది.. ముగ్గురు తెలుగు వారు
- మృతదేహాలను చూసి బోరుమన్న బంధువులు
- విమానాశ్రయంలో మృతులకు సీఎం పినరయ్ నివాళి

కువైట్‌లోని అల్ మంగాఫ్‌లో ఈ నెల 12న జరిగిన ఘోర అగ్ని ప్రమాదంలో 49 మంది కార్మికులు మృతిచెందిన విషయం తెలిసిందే. వారిలో 45 మందిని భారతీయులుగా గుర్తించారు. ఆ మృతదేహాలను వాయుసేన విమానంలో కేరళలోని కొచ్చి అంతర్జాతీయ విమానాశ్రయానికి తీసుకువచ్చారు. మృతదేహాలను తీసుకువస్తున్నారనే సమాచారం తెలుసుకున్న బాధిత కుటుంబ సభ్యులు ఎయిర్‌పోర్టుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

దాంతో ఆ ప్రాంతమంతా ఉద్విగ్న పరిస్థితులు నెలకొన్నాయి. మృతదేహాలను చూసి బంధువులు బోరుమన్నారు. వారి రోదనలతో పరిసరాలు శోక సంద్రంగా మారాయి.

### అధికంగా కేరళ వాసులే..

మృతుల్లో 23 మంది కేరళవాసులు కాగా.. ఏడుగురు తమిళనాడుకు చెందిన వారు ఉన్నారు. ఏపీకి చెందినవారు ముగ్గురు. ఒక కర్ణాటక వ్యక్తి ఉన్నారు. మిగిలిన వారు ఉత్తరాది రాష్ట్రాలకు చెందిన వ్యక్తులు. దక్షిణాది రాష్ట్రాలకు చెందిన 34 మంది మృత దేహాలను కేరళలోని కొచ్చి ఎయిర్ పోర్ట్‌లో దించారు. మిగిలిన తొమ్మిది మృత దేహాలను ఢిల్లీకి తరలించారు.

### సీఎం నివాళి

విమానాశ్రయంలో కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్, కేంద్రమంత్రి సురేశ్ గోపి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కే. సురేంద్రన్‌లు మృతులకు ఘన నివాళులర్పించారు. అనంతరం మృత దేహాలను అంబులెన్స్ లలో వారి స్వస్థలాలకు తరలించారు.

# యువత చైతన్యంతోనే డ్రగ్స్ నివారణ

- వైద్య ఆరోగ్య మంత్రి రాజనర్సింహా
- అడిక్షన్ సైకియాట్రీ జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

యువత చైతన్యంతోనే డ్రగ్స్ నివారణ సాధ్యమని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర్ రాజ నర్సింహ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో అడిక్షన్ సైకియాట్రీ జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ పట్టణంలో జూన్ 22 23 తేదీల్లో ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ ఆధ్వర్యంలో నిర్వహించు అడిక్షన్ సైకియాట్రీ జాతీయ స్థాయి సదస్సును విజయవంతం చేయాలని కోరారు. డ్రగ్స్ మహమ్మారి నివారణపై యువతలో సామాజిక చైతన్యం, అవగాహన కల్పించడానికి ఈ సదస్సు దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ తెలంగాణ స్టేట్ బ్రాంచ్ జనరల్ సెక్రటరీ డాక్టర్ విశాల్ ఆకుల, ఎర్రగడ్డ మానసిక వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. ఉమా శంకర్, ఆర్గనైజింగ్ చైర్ పర్సన్ డాక్టర్ జార్జి రెడ్డి, డాక్టర్ ఫణి కాంత్, డాక్టర్ రవితేజ ఇన్నమూరి, డాక్టర్ అశోక్ అలిమ్ చందాని, పాల్గొన్నారు.

- విధి నిర్వహణకు వెళుతూ..

# రోడ్డు ప్రమాదంలో ముగ్గురి మృతి

**గూడూరు:** జాతీయ రహదారిపై మహబూబాబాద్ నుంచి గూడూరు వైపు వస్తున్నలారీబోల్తాపడింది. అందులో ఉన్న ముగ్గురు ప్రయాణికులు లారీ కింద పడినలిగిపోయిఅక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. మృతిచెందిన వారు గూడూరు మండలంలోని మచ్చర్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దేవేందర్, మట్టవాడ శివారు కొంగరగిద్ద గ్రామానికి చెందిన ధనసరి పాపారావుతో మరొకరు ఉన్నారు. మచ్చర్ల గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు దేవేందర్, గూడూరు సీఐ వద్ద గన్‌మెన్‌గా పనిచేస్తున్న పాపారావు విధులు నిర్వర్తించడం కోసం వెళ్తూ ఈ ప్రమాదంలో చిక్కుకున్నారు. సంఘటనా స్థలానికి చేరుకున్నఎస్ఐ నగేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


# కవితతో కేటీఆర్ భేటీ



- తీహార్ జైలులో ములాఖత్
- సోదరికి పలకరింపు.. ఆరోగ్యంపై ఆరా
- కేసు విషయంలో ధైర్యం చెప్పిన సోదరుడు

ఢిల్లీ లిక్కర్ కేసులో విచారణ సందర్భంగా ఎమ్మెల్సీ కవిత తీహార్ జైలులో ఉన్నారు. కాగా, ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు శుక్రవారం ములాఖత్ అయ్యారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కేసు విషయంలో ధైర్యంగా ఉండాలని చెప్పారు. కాగా, ఇటీవలే ఎమ్మెల్సీ కవితకు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు మరో రెండు వారాల పాటు జ్యూడీషియల్ రిమాండ్ పొడిగించింది. ఈ నెల 21వ తేదీ వరకు రిమాండ్ లో ఉండనున్నారు. మరోవైపు చదువుకోవడానికి తొమ్మిది పుస్తకాలు కావాలని కోరగా కోర్టు పర్మిషన్ ఇచ్చింది.

# భారత్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు



విస్తృత సాంకేతికతతో అత్యంత పారదర్శకంగా నిర్వహణ

నా గెలుపు ప్రపంచ ప్రజాస్వామ్య విజయం

టెక్నాలజీలో గుత్తాధిపత్యం పోవాలి..

జి-7 సదస్సులో ప్రధాని మోదీ పిలుపు

# యువకుడిపై కత్తులతో దాడి

### హైదరాబాద్‌లో ఘటన

హైదరాబాద్ సిటీ ఆసిఫ్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కుతుబ్బుద్దీన్ అనే యువకుడిపై కత్తులతో దాడి చేసి గుర్తు తెలియని దుండగులు పారిపోయారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆయన్ని మెహిదీపట్నం నానల్‌నగర్‌లోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఆసిఫ్‌నగర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

# ఎన్టీఆర్ భరోసా

## ఏపీ పింఛన్ స్కీమ్‌కు పేరు మార్పు

- ₹3 వేల నుంచి ₹4 వేలకు పెంపు
- పెంచిన పింఛన్ డబ్బులు ఏప్రిల్ నుంచే
- జులై నెలలో ఒక్కో పింఛన్ దారుడికి ఏడు వేలు పంపిణీ
- చర్యలు తీసుకున్న సీఎం చంద్రబాబు

ఏపీలో పింఛన్ పథకానికి పేరు మార్చారు.. ఇప్పటి వరకు ఈ పథకం వైఎస్సాఆర్ పేరుతో కొనసాగుతుండగా తాజాగా ఆ పేరును తొలగించి ఎన్టీఆర్ భరోసాగా పునరుద్ధరణచేసినట్టుప్రభుత్వప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే చంద్రబాబు ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం.. ₹ 3 వేలుగా ఉన్న పెన్షన్‌ను ₹ 4 వేలకు పెంచారు. వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, చేనేత కార్మికులు, మత్స్య, చర్మ కారులు, డప్పు కళాకారులు, కల్లుగీత కార్మికులు, హిజ్రాలు, హెచ్‌ఐవీ బాధితులకు ఇక నుంచి నెలకు ₹ 4 వేల పెన్షన్‌ను ప్రభుత్వం అందించనుంది. పెంచిన పెన్షన్ స్కీమ్‌ను ఏప్రిల్ నుంచే అమలు చేయనుండగా.. జులై 1న పెన్షన్ దారులు ₹ 7 వేలు అందుకోనున్నారు. ఏప్రిల్ నుంచి 3 నెలలపాటు ఒక్కో నెలకు ₹ 1000 చొప్పున, జులై నెల ₹ 4 వేలు పెన్షన్ కలిపి.. ₹ 7 వేలు పెన్షన్ దారులు పొందనున్నారు. పెన్షన్ పెరగడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# నాగూర్ కే లో సామూహిక అక్షరాభ్యాసం

చైర్మన్ మహానంద,



మన సాక్షి గొంతుక ప్రతినిధి /కంగ్టి, జూన్ 14,

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండలంలోని నాగూర్ కే ఎంపీపీఎస్ పాఠశాలలో శుక్రవారం ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మహానంద తొలుత సరస్వతి చిత్రపటానికి పూజలు చేశారు. అనంతరం, చిన్న పిల్లలచే అక్షరాభ్యాసం చేపట్టారు. ప్రాథమిక విద్యాభ్యాసం మెరుగుపరచాలని చైర్మన్ టీచర్లను కోరారు. విద్యార్థులకు యూనిఫామ్ నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతి సెక్రెటరీ ప్రదీప్ కుమార్, హెచ్ఎం నర్సింలు, టీచర్ ప్రభాకర్ విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ హర్షణపల్లి సూర్యరావు జన్మదిన వేడుకలు

మన సాక్షి/గొంతుక/కూకట్పల్లి/ ప్రతినిది/విఠల్/జూన్14...

తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు శ్రీ హర్షణపల్లి సూర్యరావు 67'వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది, కూకట్ పల్లి పార్టీ కార్యాలయంలో నిర్వహించినటువంటి జన్మదిన వేడుకల్లో ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు నాయినేని సూర్యప్రకాష్ రావు మరియు కూకట్ పల్లి అసెంబ్లీ ఇన్చార్జి మాధవరం కాంతారావు పాల్గొన్నారు,

మృదు స్వభావి, స్నేహశీలి అన్నా అంటే నేనున్నానని పలికేటువంటి ఆపద్బాంధవుడు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీ హర్షణపల్లి సూర్యరావు జన్మదిన సందర్భంగా కూకట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు అనంత నాగరాజు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి జన్మదిన వేడుకల్లో పుట్టినరోజు జరుపుకుంటున్నటువంటి సూర్య రావు పాల్గొని కేక్ కట్ చేసి తన యొక్క 67'వ జన్మదినాన్ని కార్యకర్తలు మధ్యన జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు, అదేవిధంగా కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలో మూడవసారి ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఇంక సంతోషంగా ఉందని తెలియజేస్తూ, ఎన్నో ఏండ్లుగా క్రమశిక్షణతో భారతీయ జనతా పార్టీలో కొనసాగుతూ పార్టీ యొక్క సిద్ధాంతాలకు కట్టుబడి ఈరోజు అనేక విజయాలను సొంతం చేసుకున్నటువంటి సందర్భంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తల అయినందుకు సంతోషంగా ఉందని శ్రీ అర్షనపల్లి సూర్యరావు తెలియజేశారు, అలాగే జన్మదిన వేడుకలకు విచ్చేసినటువంటి ప్రముఖులందరూ కూడా సూర్యరావు గారికి జన్మదిన శుభాకాంక్షలు



తెలియజేస్తూ వారిని అభినందించారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు యాంజల పద్మయ, వెంకటస్వామి, సిహెచ్ సూర్యరావు, షేక్ షాజహాన్, రాష్ట్ర ఓబీసీ మోర్చ నాయకులు శ్రీనివాస్ గౌడ్ డివిజన్ నాయకులు భూపాల్ రెడ్డి ,నర్సింగ్, ఈరంటీ సాయికుమార్, రాజ్ రెడ్డి, శంకర్ చౌదరి,శంకర్ రెడ్డి , కృష్ణప్రియ, దిలీప్ కుమార్, బాల కుమార్, సాయి, బాలరాజు , ఇమ్రాన్ , సాయి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మ బోనాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

**మౌలిక వసతులు కల్పించాలని, శంషాబాద్ మున్సిపల్ కమిషనర్ వినతిపత్రం అదజేసిన 8వ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి**

రాజేంద్రనగర్ /మన సాక్షి గొంతుక




రాజేంద్ర నగర్ నియోజకవర్గలోని శంషాబాద్ మున్సిపాలిటీలోని 8వ వార్డు లో పోచమ్మ గడ్డ, సంజయ్ వాడ, బృందావన్ టౌన్షిప్ లోని పోచమ్మ మైసమ్మ ఉమ్మడి బోనాల సందర్భంగా ప్రతి సంవత్సరం సికింద్రాబాద్ లస్కర్ బోనాల పండగ ఉత్సవాలు ప్రతి సంవత్సరం పురాతన గ్రామ దేవతల బోనాలు ఘనంగా నిర్వహిస్తారని, ఈ బోనాలకు, శంషాబాద్ మున్సిపాలిటీలోని, దేవాలయాలకు, పారిశుద్ధ్య పనులు, కలర్స్, లైటింగ్స్ అన్ని సర్వం సిద్ధం చేయాలని మున్సిపల్ కమిషనర్ సుమన్ రావుకు వినతి పత్రన్ని శంషాబాద్ మున్సిపాలిటీ 8వ వార్డు కౌన్సిలర్ తోకల విజయలక్ష్మి, యువ నాయకులు తోకల మురలీకృష్ణ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ప్రతి ఏటా అంగరంగ వైభవంగా జరిగే బోనాల ఉత్సవాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేయాలని కోరారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థ పురోగతికి యువత నడుం బిగించాలి.

**- జాతీయ ఉపాధ్యక్షుడు డా. సూక్కా డేనియల్ పిలుపు**
**- నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా కొమ్ము అభిలాష్ నియామకం..**
**- తన నియామకం కోసం సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపిన అభిలాష్**




మనసాక్షి గొంతుక /షాద్ నగర్ ప్రతినిధి:-

నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ సోషల్ జస్టిస్ కమిషన్ సంస్థ పురోగతికి యువత నడుం బిగించాలని జాతీయ ఉపాధ్యక్షుడు డా. సుక్కా డేనియల్ పిలుపునిచ్చారు. జాతీయ మానవ హక్కులు సామాజిక న్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర యువజన విభాగం నూతన అధ్యక్షుడిగా కొమ్ము అభిలాష్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా గురువారం సాయంత్రం నిర్వహించిన ఓ కార్యక్రమంలో జాతీయ ఉపాధ్యక్షుడు డా. సూక్కా డేనియల్ చేతుల మీదుగా అభిలాష్ నియామక పత్రాన్ని అందుకున్నారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ చేతుల మీదుగా అభిలాష్ ఐడి కార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్క డానియల్ మాట్లాడుతూ... సంస్థ పురోగతికి యువత నడుం బిగించాలని, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు కొమ్ము అభిలాష్ యువతను సమీకరించి ఆర్గనైజేషన్ ను ముందుకు తీసుకెళ్లడానికి తమ వంతు కృషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గువేణుమాధవ్ మాట్లాడుతూ... అభిలాష్ రాష్ట్ర యూత్ అధ్యక్షుడిగా ఎన్నిక కావడం చాలా సంతోషకరమని, యువత తలుసుకుంటే సాధ్యం కానిది ఏదీ లేదని, ఏ వ్యవస్థ అభివృద్ధి చెందాలన్నా యువకుల పాత్ర ప్రధానమైనదని, ఈ పదవికి అభిలాష్ సమర్ధుడని అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకన్న బాబు, శ్రీనివాసులు, పుంటికూర జయంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా తనకు ఈ పదవి రావడానికి కృషిచేసిన జాతీయ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుక్క డానియల్ కు, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సగ్గు వేణుమాధవ్ కు, ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ వెంకన్న బాబులకు కొమ్ము అభిలాష్ కృతజ్ఞతలు తెలియజేశారు.



# విద్యతో పాటు విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరం

**పెద్దయెల్కిచర్ల కు నూతన జి హెచ్ ఎమ్ గా వచ్చిన వెంకట్ రెడ్డికి స్వాగతం పలికిన మాజీ సర్పంచ్ కమ్మరి భూపాలాచారి**

మన సాక్షి గొంతుక /జూన్ 14(రంగా రెడ్డి జిల్లా బ్యూరో

జిల్లేడు చౌదరి గూడెం మండల పరిధిలోని పెద్దయెల్కిచర్ల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు నూతనంగా విచ్చేసిన జి హెచ్ ఎమ్ వెంకట్ రెడ్డికి గ్రామస్తులతో ఉపాధ్యాయులతో కలిసి స్వాగతం తెలిపి ఘనంగా మాజీ సర్పంచ్ కమ్మరి భూపాలాచారి సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద కుటుంబాలకు సంబంధించిన విద్యార్థులు ఉంటారని వారిలోని ప్రతిభను వెలుగులోకి తేవాల్సిన బాధ్యత గురువుల పైనే ఉంటుందనివారిని ఉత్తమ విద్యార్థులు గా తీర్చిదిద్దే బాధ్యత గురువుల పైనే ఉంటుందనికానీ దీనికి తల్లిదండ్రుల సంపూర్ణ సహకారం అవసరం అని అన్నారు. పిల్లలకు విలువలతో కూడిన విద్యను అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారుకార్యక్రమంలో ప్రాతమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ ఉపాధ్యాయులు రూపారాని,శంకర్,పద్మ,మాజీ చైర్మన్ చెనగళ్ల కృష్ణయ్య, రావుల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలల చదువు... రేపటి భవితకు వెలుగు!!

**సర్కార్ బడిలో చదువులు మీ పిల్లల జీవితంలో వెలుగులు!**
**కేశంపేట జడ్పిటిసి శ్రీమతి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి**

మన సాక్షి గొంతుక/ షాద్ నగర్ ప్రతినిధి:-




కేశంపేట్ మండలంలోని పాపిరెడ్డి గూడ గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ఏంఈఓ మనోహర్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పిటిసి విశాల. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో, ఎంపీఓ, హై స్కూల్ హెచ్ఎం, ప్రాథమిక పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్స్, సిబ్బంది, చిన్నారులు, విద్యార్థులు, సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# బంగారం కోసం కన్న తల్లి దండ్రులనే కడ తేర్చిన కసాయి కొడుకు

సంగారెడ్డి :

అత్యాసకు పోయి దురు వ్యసనాలకు లోనై కన్న తల్లి దండ్రులనే కడతేర్చాడు ఓ కసాయి కొడుకు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండలానికి చెందిన సాదుల్లనగర్ నివాసి అయిన సాకలి లక్ష్మన్ బ్రతుకు తెరువు కొరకు దుండగల్ లొ ఒక ప్రైవేట్ ఉద్యోగం చెయ్యడానికి వెళ్ళాడు. అక్కడ అనేక దురువ్యసనాలకు లోనైన లక్ష్మన్ డబ్బుల కొరకు కన్న తల్లి మెడలో ఉన్న బంగారం పై కన్ను పడింది. ఎలాగైనా బంగారం తల్లి దగ్గర నుండి తీసుకోవడానికి పక్కా పథకం ప్రకారం గత నెల మే 22 రోజున తన తల్లి తండ్రులను దుందిగల్ తీసుకెళ్లాడు. అందరూ కలిసి మద్యం సేవించి విందు చేసుకున్నారు.

నిందితుడి భార్యతొ కలిసి 3.5 తులాల బంగారం మీద కన్నేసి సమయం కోసం ఎదురు చూశారు. ఎక్కడి వాళ్ళు అక్కడి నిద్రలో జరుకున్న తర్వాత సొంత తల్లిదండ్రులను గొంతునులిపి కడతేర్చాడు. దానికి అతని భార్య అనిత పూర్తిగా సహకరించినట్టు తెలిసింది. ఆ తర్వాత కారులో నర్సాపూర్ అటవీ సమీపంలోని రాయరావు చెరువు చెట్ల పొదల్లో తల్లిదండ్రుల శవాలపై పెట్రోలు పోసి నిప్పంటించాడు నికృష్టపు కొడుకు.



మాజీ మంత్రివర్యులు పుణ్య దంపతులైన పొన్నాల అరుణాదేవి లక్ష్మయ్య పెళ్లిరోజు సందర్భంగా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ధర్మపురి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో రోగులకు పాలు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎండి మాజీద్,సౌద మహేష్,ఎండి ఫయాజ్,సుల్తాన్ గోవింద్ రెడ్డి,మదూరి రాజు,కొలనుపాక శివరాజ్,సోషల్ మీడియా కన్వీనర్ తుంగ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:




ప్రపంచ రక్త దాత దినోత్సవం సందర్భంగా జనగామ జిల్లాలోని కళ్లెం గ్రామంలో నిర్వహించిన రక్తదాన శిబిరం కార్యక్రమంలో గత దశాబ్ద కాలంగా ఇప్పటివరకు 89 సార్లు రక్తదానం చేసిన మల్లి గారి రాజు ను శాలువాతో ఘనంగా సన్మానించి,షీల్డ్ అందజేస్తున్న జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జనగామ డిఎంహెచ్ఓ హరీష్ రాజ్ మరియు ప్రపంచ రక్తదాత దినోత్సవ కార్యక్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

# మూడో విడత ఇందిరమ్మ ఇండ్లకు పట్టాలు ఇవ్వండి

- సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్
- సిపిఎం ఆధ్వర్యంలో మునిసిపల్ కమిషనర్ కి మెమోరాండం అందజేత



మునిసిపల్ కమిషనర్ కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

పట్టణంలోని మూడో విడత ఇందిరమ్మ లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వగా,చిన్న రేకుల ఇల్లు నిర్మించుకున్న వాటికి ఇంటి నెంబర్లు ఇవ్వాలని శుక్రవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జనగామ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. అనంతరం సిపిఎం జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ మాట్లాడుతూ రెక్కాడితే.. కానీ డొక్కాడని స్థితిలో ఉండి కాయ కష్టం చేసి చిన్న ఇండ్లు కట్టుకున్న ఇందిరమ్మ కాలనీ వాసులకు ఉందామంటే కరెంటు లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం ఐదు లక్షల లోను ఇచ్చి ఆదుకోవాలని అన్నారు. వాటికి మ్యూటేషన్ చేసి ఇండ్ల నెంబర్లతో పాటు మౌలిక సదుపాయాలు కరెంటు,సీసీ రోడ్డు,డ్రైనేజీ సౌకర్యాన్ని కల్పించాలని అన్నారు. లేని పక్షంలో ప్రజలందరినీ ఐక్యం చేసి పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయం ముట్టడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి,సుంచు విజేందర్,ఇందిరమ్మ లబ్ధిదారుల అధ్యక్షులు కళ్యాణం లింగం,పట్టణ కమిటీ సభ్యులు పల్లెర్ల లలిత,ఎర్ర రజిత,ముసిపట్ల జయ,కొమ్మ గళ్ళ మని,బండ రమాదేవి,ఏనుగుల కమల,సౌందర్య,శాంత,రమ,సుధాకర్,అండాలు బాలస్వామి,ఎండి. మైవెళ్లి పద్మ తదితరులు పాల్గొన్నారు.

# పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలి

- తెలంగాణ విజయడైరి పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటి ఆధ్వర్యంలో ప్రగతిభవన్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేత
- అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి వినతి పత్రం అందజేత

మన సాక్షి గొంతుక ప్రతినిధి/హైదరాబాద్:

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పాడిరైతుల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ విజయడైరి పరిరక్షణ సమితి రాష్ట్ర కమీటి ఆధ్వర్యంలో శుక్రవారం ప్రగతిభవన్ లో ప్రజావాణిలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అలాగే డైరీ సమస్యలు పరిష్కరించాలని రెవిన్యూ,గృహనిర్మాణ సహకార పౌర సరఫరాల శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ని కలిసి వినతిపత్రం అందజేశారు. అనంతరం తెలంగాణ పరిరక్షణ సమితి రాష్ట్ర కన్వీనర్ సాదం రమేష్,కో కన్వీనర్ ఇమ్మడి శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ విజయడైరి పాడిపరిశ్రమ అభివృద్ధి సమాఖ్య లాలాపేట డైరీకీ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 2 లక్షల పైన పాడిరైతులు ఆధారపడి బతుకుతున్నారని,గత ప్రభుత్వం 2020 జనవరి నెల నుండి ఇన్సెంటివ్ బకాయిలు ఇవ్వకుండ,పాడిరైతులకు లేని పోని ఆశలు పెట్టి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ శాఖల బ్యాంక్ లలో ఋణాలు ఇప్పించారని,గత 2023 సంవత్సరం అక్టోబర్ నెల నుండి ఇవ్వటికి కూడ పాల బిల్లులు ఇవ్వకుండ మూడు,నాల్గు బిల్లులు పెండింగ్ పెట్టి ఎప్పుడో ఒక బిల్లులు ఇస్తున్నారన్నారు. ఋణాలు ఉన్న రైతులకు నెల ఇంస్టాల్ మెంట్ లు చెల్లించకపోవడం వలన చెక్ బౌన్స్ తో,బయట బ్యాంక్ లో ఋణం తీసుకోవాలన్నా రైతులకు ఇవ్వడం లేదని రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. గత 5 నెలలు క్రింద లాలపేట డైరీ ముందు పాడిరైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేసిన క్రమంలో డైరీ యం.డి 20 రోజులలోపు పాల బిల్లులు మొత్తం చెల్లీస్తూ 4 రూపాయలు ఇన్సెంట్ బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారని,కాని ఇప్పటికి కూడ పాడిరైతుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా విజయడైరి పాడిరైతుల పరిస్థితి ఉందని,పాల బిల్లుల డీడీ లకు ఫోన్ లు చేసిన స్పందన లేదని,ఫోన్ లో కూడా అందుబాటులో ఉండటం లేదని,జి.ఎం కి ఫోన్ చేసిన స్పందన లేదని,గ్రామ డైయిరీలో అడిగితే నిర్లక్ష్యపు సమాధానాలు ఇస్తున్నారన్నారు. ఆవులు బర్రెలు, చనిపోతే పాడి పశువులకు ఇన్సూరెన్స్ పథకం లేదు,డైరీ లో లోన్స్ తీసుకున్నావారికి డైరీ నుండి 10 వేలు సబ్సిడీ ఇస్తామని అన్నారని,దాణా,మినరల్ మిక్షర్, కాల్షియం,పశువులకు సంబందించిన మందులు సబ్సిడీ పైన ఇస్తామని అన్నారు. అవేవీ అందడం లేదన్నారు. కావున వెంటనే పాడిరైతుల సమస్యలు పరిష్కారం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉల్లిబోయిన సునీల్,తెల్లగొర్ల శ్రీనివాస్ రావు,సొక్క%శీ% రాములు, తదితరులు పాల్గొన్నారు.



ప్రగతిభవన్ ప్రజావాణిలో వినతిపత్రం అందజేస్తున్న రాష్ట్ర విజయడైరి పరిరక్షణ సమితి సభ్యులు

# రక్తదానం ప్రాణదానంతో సమానం

- విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలి
- మంచినీటి సరఫరాకు పక్కాగా సర్వేను నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:

జిల్లాలోని లింగాల ఘనపురం మండలంలోని కళ్లెం గ్రామంలో ప్రపంచ రక్తదాత దినోత్సవం (జూన్ 14న) సందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ రిబ్బన్ కటింగ్ చేసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆపదలో ఉన్న మనిషిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ రక్తదానం చేయాలని కోరారు. సురక్షితమైన,నాణ్యమైన రక్తాన్ని అవసరమైన వారికి అందించేందుకు మనందరం రక్తదానం చేసి ఒకరి ప్రాణాలను కాపాడుదామని పిలుపునిచ్చారు. బ్లడ్ బ్యాంకుల్లో తగిన నిల్వలు ఉండేలా చూసే బాధ్యత అందరి మీద ఉందని పేర్కొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన వారికి రక్తదానం చేయడం అత్యంత కీలకమని వివరించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని తెలిపారు. అదే విధంగా ఈ రక్తదాన కార్యక్రమానికి పెద్ద ఎత్తున రక్తదానానికి ముందుకు వచ్చిన దాతలను అభినందించారు. అలాగే వారిని శాలువాతో సత్కరించి, ప్రశంసాపత్రాలను అందజేశారు. అనంతరం స్థానిక (కళ్లెం) లోని జెడ్పీహెచ్ఎస్ పాఠశాలను సందర్శించి,విద్యార్థులతో మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రతి రోజూ బడికి హాజరు కావాలని,ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని, నేర్చుకోవాలన్నారు. విద్యార్థులు చదువులో ఉన్నతంగా రాణించాలని సూచించారు. పాఠ్యాంశాల్లోని పలు ప్రశ్నలను విద్యార్థులను అడుగగా, వాటికి సరైన సమాధానాలు చెప్పిన విద్యార్థులను అభినందించారు. కళ్లెం లోని మిషన్ భగీరథ కింద ఇంటింటి నల్లా కనెక్షన్ల సర్వే ప్రక్రియను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచి నీటి సరఫరాకు సర్వేను పక్కాగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు. సమస్యలు,లోపాలను క్షేత్రస్థాయిలో వివరాలను సేకరిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా సర్వే ప్రక్రియలో వివరాల నమోదును పరిశీలించి,సిబ్బందికి తగు సూచనలు చేశారు. అలాగే తానే స్వయంగా ఇంటి సభ్యులతో మాట్లాడి,వివరాలను సేకరించి యాప్ లో నమోదు చేశారు. ఈ పరిశీలనలో ఆయన వెంట డీఎంహెచ్ఓ హరీష్ రాజ్,సంబంధిత అధికారులు, సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.








# ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా రక్తదానం

## రక్త బంధ ఆర్గనైజేషన్ కన్నా వెంకటేష్

మన సాక్షి గొంతుక ప్రతినిధి/ఏపీ/అనంతపురం(జూన్ 14):

ధర్మవరం చెందిన కన్న వెంకటేష్ రక్త బంధం మార్గదర్శన్ ద్వారా దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి అనంతపూర్,కడప,కర్నూలు జిల్లాల్లో వారి మిత్రుల ద్వారా దాదాపు ఇప్పటివరకు 4500 పైగా బ్లడ్ క్యాంపుల ద్వారా మరియు బత్తలపల్లి ఆర్.డి.టి హాస్పిటల్ లో తల సేమియా చిన్నారులకు అనునిత్యం రక్తదాతలను పంపిస్తూ ఉన్నారు. శుక్రవారం ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా రక్త బంధం ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ తన పుట్టినరోజు సందర్భంగా ఒక నిండు ప్రాణాన్ని కాపాడడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 24 సార్లు రక్తము,22 సార్లు తెల్ల రక్త కణాలు మొత్తం 46 సార్లు రక్తదానం చేయడం జరిగిందని,భవిష్యత్తులో ప్రతి మూడు నెలలకు ఒకసారి ఖచ్చితంగా రక్తదానం చేస్తానని తెలపడం జరిగింది.



ప్రపంచ రక్త దాతలు దినోత్సవం సందర్భంగా స్వచ్ఛందంగా రక్తం ఇవ్వడానికి ధర్మవరం నుంచి అనంతపూర్ దీపు బ్లడ్ బ్యాంక్ కు వచ్చి తను 24 వ సారి రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్లడ్ బ్యాంక్ సిబ్బంది మరియు రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మరియు బ్లడ్ బ్యాంకు సిబ్బంది కన్న వెంకటేష్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కన్న వెంకటేష్ మాట్లాడుతూ




## విద్యార్థులు మంచి చేతి వ్రాత నేర్చుకోవాలి

### ఎస్.ఆర్.ట్యూషన్ హ్యాండ్ రైటింగ్ సమ్మర్ క్యాంప్ ముగింపు క్లాసులో కౌన్సిలర్ సమద్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
విద్యార్థులు మంచి చేతి వ్రాత నేర్చుకోవాలని ఎస్.ఆర్.ట్యూషన్ హ్యాండ్ రైటింగ్ సమ్మర్ క్యాంప్ ముగింపు క్లాసులో కౌన్సిలర్ సమద్ అన్నారు.జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్ ట్యూషన్ అకాడమి వారు సమ్మర్ సెలవులో పిల్లలకు సమ్మర్ హ్యాండ్ రైటింగ్ క్యాంప్ ఏర్పాటు చేశారు.టెస్ట్ అనంతరం వారికి సర్టిఫికెట్స్ బహుకరించడం జరిగింది.కార్యక్రమ ముఖ్య అతిథి సమద్,అకాడమి నిర్వాహకులు అన్వర్ మాట్లాడుతూ ఎస్.ఆర్ ట్యూషన్ అకాడమీ గత సంవత్సరం ఏర్పాటు చేయడం జరిగిందని,విద్యార్థులకు బేసిక్స్ తో పాటు విద్యార్థులకు స్పీచ్ నైపుణ్యాలు,స్టేజ్ ఫియర్ లేకుండా వివిధ యాక్టివిటీస్ నేర్పించడం జరుగుతుందన్నారు.అనంతరం ట్రైనర్ మేరాజ్ మాట్లాడుతూ లుసీడ హ్యాండ్ రైటింగ్ ను రాష్ట్రంలో లో పది వేల మంది విద్యార్థులకు నేర్పిస్తున్నాను అని తెలిపారు.విద్యార్థులకు ఇంట్రెస్ట్ ఉంటే ఏది అయిన సాధించవచ్చు.ఎస్.ఆర్ ట్యూషన్ విద్యార్థులు ఇంట్రెస్ట్ తో తక్కువ సమయంలో లూసిడ హ్యాండ్ రైటింగ్ నేర్చుకున్నారు చాలా సంతోషంగా ఉంది అని కొనియాడారు.అనంతరం ట్రైనర్ ని శాలువతో సత్కరించారు.

## కాంగ్రెస్ నాయకుడి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మండల అధ్యక్షుడు

**మన సాక్షి గొంతుక /బచ్చన్నపేట మండలం**



జనగామ జిల్లా బచ్చన్నపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్







నాయకుడు గుర్రపు బాలరాజు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా బచ్చన్నపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి శాలువతో సత్కరించి ,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆ దేవుడిని వేడుకుంటున్నట్లుగా తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, దిడిగా రమేష్ ,జ్యోతి భాస్కర్ ,ఎద్దు హరీష్, అక్కిరెడ్డి శ్రీధర్, కనకయ్య, నీలం రమేష్, దేవరకొండ రమేష్, మల్లయ్య పాల్గొన్నారు.

# నిషేధిత గుట్కాలు,పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు





### - బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం,మద్యపానం నిషేధం
### - పొగాకు నియంత్రణకు అవగాహన సైన్ బోర్డులను పక్కాగా ఏర్పాటు చేయాలి
### - జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**
నిషేధిత గుట్కాలు,పొగాకు ఉత్పత్తులను విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.శుక్రవారం నాడు జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో డీసీపీ సీతారాంతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం (ఎన్టీసీపీ) కింద జిల్లాస్థాయిలో సమన్వయ కమిటీ (డీఎల్సీసీ) అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వం జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని 2007లో తీసుకొచ్చిందని అన్నారు.ప్రాణాంతకమైన పొగాకు ఉత్పత్తుల వాడకం,ధూమపానం నివారణ,విక్రయాల నిషేధం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం,మద్యపానం నిషేధమని తెలిపారు.కిరాణా,పాన్ షాపుల్లో నిషేధిత గుట్కాలు, సిగరెట్లు,పొగాకు ఉత్పత్తుల విక్రయాలు జరగకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.వంద మీటర్ల పరిధిలో ప్రతి పాఠశాల వద్ద,ప్రతి గ్రామ పంచాయతీలలో అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, ఓరియంటేషన్ ప్రోగ్రాంను నిర్వహించాలని సూచించారు.ఎన్సీడీ కింద ఒకరిని నియమించాలని,ప్రతి పాఠశాల వద్ద సాయంత్రాలు,రాత్రుళ్ళు పోలీసు పెట్రోలింగ్ ద్వారా నిరంతర పర్యవేక్షణ చేయాలని తెలిపారు.బస్టాండ్,రైల్వే స్టేషన్ లలో విస్తృత స్థాయిలో ప్రచార కార్యక్రమాలు నిర్వహించి, అవగాహన కల్పించాలని సూచించారు.బస్టాండ్,రైల్వే స్టేషన్ వద్ద బాల కార్మికులు లేకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర డాక్టర్,మునిసిపల్ కార్యాలయాలు,ప్రతి పాఠశాలను సందర్శించి,ప్రతి వారం నివేదికను సమర్పించాలని స్పష్టం చేశారు.అలాగే %జ్యూూ (జఅస్త్రుతీవ్వం ఖఅస శ్రీవతీ ఃశీమ్ఖఎఎశీ ాతీశీసబష్ఠిం ాూష్%) ప్రకారం సెక్షన్ 4 - బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం నిషేధం కింద కేసు నమోదు చేసి,సెక్షన్ 21 కింద రూ.200 జరిమానా విధించడం జరుగుతుందని,సెక్షన్ 6%ఖ% - మైనర్లకు,మైనర్లచే పొగాకు ఉత్పత్తుల విక్రయాల కింద కేసు నమోదు చేసి,సెక్షన్ 24 కింద రూ. 200 జరిమానా విధించడం జరుగుతుందని,సెక్షన్ 6%ఎ% -వంద మీటర్ల రేడియస్ లో ఏదైనా విద్యాసంస్థ పరిధిలో పొగాకు ఉత్పత్తుల విక్రయాల కింద కేసు నమోదు చేసి,సెక్షన్ 24 కింద రూ. 200 జరిమానా విధించడం జరుగుతుందని,సెక్షన్ 5 - ప్రత్యక్షంగా/పరోక్షంగా నిషేధిత పొగాకు ఉత్పత్తుల ప్రకటనల కింద కేసు నమోదు చేసి,సెక్షన్ 22 కింద రూ. 1000 జరిమానాతో పాటు రెండు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష, కొన్ని సందర్భాల్లో రెండూనూ విధించడం జరుగుతుందని తెలిపారు.ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టరీత్యా కేసులు నమోదు చేసి, జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

అనంతరం డీసీపీ మాట్లాడుతూ.....

బస్టాండ్,రైల్వే స్టేషన్,తదితర బహిరంగ ప్రదేశాల్లో పొగాకు నియంత్రణకు సంబంధించిన నిషేధిత అవగాహన సైన్ బోర్డులను పక్కాగా ఏర్పాటు చేయాలని సూచించారు.జువైనల్ జస్టిస్ యాక్ట్ - సెక్షన్ 77 ప్రకారం పొగాకు ఉత్పత్తుల వాడకం,మైనర్లకు డ్రగ్స్ సరఫరా కింద కేసు నమోదు చేసి, రూ.లక్ష జరిమానాతో పాటు ఏడు సంవత్సరాల కఠిన కారాగార శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో డీఎంహెచ్ఓ హరీష్ రాజ్,డీఆర్డీఓ మొగులప్ప,జీఎం ఇండస్ట్రీస్ మేనేజర్ రమేష్,ప్రోగ్రాం అధికారులు డా.సుధీర్,కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

**మీ - సేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు:రెవెన్యూ అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**

మీ - సేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేస్తే కఠిన చర్యలు తప్పవని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ అన్నారు.జిల్లాలోని మీ - సేవా కేంద్రాల యజమానులు,ఆపరేటర్ లతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మీ-సేవా కేంద్రాల్లో అధిక ఛార్జీలు వసూలు చేయొద్దని,కేంద్రాలకు వచ్చిన సభ్యులతో మర్యాదపూర్వకంగా నడుచుకోవాలని ఆదేశించారు.ఎవరికి కేటాయించిన చిరునామాలలో మాత్రమే వారు కేంద్రాలను నడపాలని సూచించారు.రిజిస్ట్రేషన్,సర్టిఫికెట్ ల జారీ,తదితర వసూళ్లలో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తే, ఎవరైనా ఈ నిబంధనలను అతిక్రమించి అవకతవకలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకుంటామని,అదే విధంగా కేంద్రాలనూ రద్దు చేస్తామని హెచ్చరించారు.ఈ సమీక్ష సమావేశంలో ఈ-జిల్లా మేనేజర్ దుర్గా రావు,తెలంగాణ స్టేట్ టెక్నికల్ సర్వీసెస్ జిల్లా మేనేజర్ రాజు,తెలంగాణ స్టేట్ ఆన్లైన్ సర్వీసెస్ మేనేజర్ రాకేష్,మీ - సేవా కేంద్రాల యజమానులు,ఆపరేటర్ లు,తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద రక్తదానం చేయండి- ప్రాణదాతలు కండి




### జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/ఏపీ/అనంతపురం (జూన్ 14):**
ప్రపంచ రక్తదాత దినోత్సవం సందర్భంగా అనంతపురం జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ ప్రెసిడెంట్ డాక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ గత కొద్ది కాలంగా రెడ్ క్రాస్ బ్లడ్ సెంటర్ కు రక్తదాన శిబిరముల నిర్వహణలో సహకరించిన వారికి వారి చేతుల మీదుగా జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి అనంతపూర్ కి చెందిన జుట్టూరు మహేష్ బాబుకి ఇప్పటివరకు దాదాపు 77 సార్లు రక్తదానం చేసిన సందర్భంగా శుక్రవారం ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా కలెక్టర్ వారిని ఆహ్వానించి జ్ఞాపికను అందజేసి ఘనంగా సన్మానించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రక్త బంధం ఆర్గనైజేషన్ రెడ్ క్రాస్ సంస్థతో కలిసి రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకొనుటలో సహకరించినందుకు మీకు జ్ఞాపకం అందజేస్తూ సన్మానిస్తున్నాం అని రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టురు మహేష్ బాబు ను జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అభినందించారు.ఆపద సమయాల్లో అవసరమైన వారికి మానవతా దృకల్పంతో స్వచ్ఛంద రక్తదానం నకు సమాజంలో ప్రతి ఒక్కరు ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని కోరారు.అనంతరం రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు జుట్టూరు మహేష్ బాబు మాట్లాడుతూ జూన్ 14 న ప్రపంచ రక్త దాన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ఐఏఎస్ చేతుల మీదుగా నన్ను ఘనంగా సన్మానించినందుకు కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని అన్నారు.18 సంవత్సరాలు నిండి కనీసం 45 కేజీలు బరువు కలిగిన వారు ఎవరైనా లింగ బేధం లేకుండా ప్రతి మూడు నెలలకు ఒకసారి స్వచ్ఛంద రక్తదానం చేయవచ్చునని ప్రతి మనిషి మానవత దృకల్పంతో ముఖ్యంగా యువతీ యువకులు ముందుకు రావాలని రక్తదానం మానవతకు సంకేతమని మనిషి ప్రమాదాల్లో ఉన్నప్పుడు,ఆపరేషన్ సమయాల్లో ఉన్నప్పుడు,ప్రాణాపాయ స్థితిలో ఉన్నప్పుడు రక్త సహాయం అవసరమవుతుందని,ఈ రక్త సహాయం మనిషికి మానవత్వంతో స్పందిస్తే తప్ప ఏ షాపుల్లోనూ ఏ మాల్ లోను లభించదు.కావున ప్రతి మనిషి స్వచ్ఛందంగా రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని రక్తదాతల దినోత్సవ ప్రాధాన్యతను గురించి రక్త బంధం ఆర్గనైజేషన్ సభ్యులు మహేష్ బాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,కాపు రామచంద్రారెడ్డి, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బేగంపేట గ్రామ వక్ఫ్ బోర్డు భూమిని కబ్జా నుండి కాపాడాలి




## కిడ్నీ సమస్య బాధితునికి 2 లక్షల 50 వేల ఎల్వోసి అందజేత

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:**
నర్మెట్ట మండలం అమ్మాపూర్ గ్రామానికి చెందిన ఇర్రి కమలాకర్ రెడ్డి కుమారుడు అజిత్ రెడ్డి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతుండగా వైద్యానికి పెద్దమొత్తములో డబ్బులు అవసరం పడగా మధ్యతరగతి కుటుంబం కావడంతో స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే దేవాదాయ మరియు అటవీశాఖ మంత్రి కొండా సురేఖ దృష్టికి తీసుకురాగా వారు వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల(రూ.2,50,000/-) ఏల్వోసి ని మంజూరు చేయించారు.అట్టి ఎల్వోసి మంజూరు పత్రాన్ని భాదితుడు అజిత్ రెడ్డికి నాగపురికిరణ్ కుమార్ అందజేశారు.బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ ఎల్వోసి ని మంజూరు చేయించిన మంత్రి కొండా సురేఖ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు,చొరవ చూపిన నాగపురి కిరణ్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.

### జిల్లా అదనపు కలెక్టర్ కు వినతిపత్రం అందించిన బేగంపేట ముస్లిం కమిటీ సభ్యులు

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/యాదాద్రి భువనగిరి:**
యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలములోని బేగంపేట గ్రామ శివారులో గల సర్వే. నెం.173 లో సుమారు ఎ.ఎ 5-09 గుంటల వక్ఫ్ బోర్డు భూమిలో గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూమిని అక్రమంగా కబ్జా చేయుటకు ప్రయత్నించుచున్నారని బేగంపేట ముస్లిం కమిటీ సభ్యులు యాదాద్రి జిల్లా అదనపు కలెక్టర్ పి.బిన్ షాలోమ్ కి వినతిపత్రం సమర్పించారు.సదరు వ్యక్తి ఇది మా భూమి అని దౌర్జన్యం చేస్తూండగా అక్కడికి ముస్లిం కుటుంబాలు రాగా స్థానికంగా ఉన్న ముస్లిం కుటుంబాలను బెదిరించి వారి తండ్రి అంత్యక్రియలు వక్ఫ్ బోర్డు భూమిలోనే చేశాడని,ఇదే విషయాన్ని ముస్లింలు స్థానిక రాజపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా,పోలీస్ అదికారుల సమక్షంలో సదరు వ్యక్తి భూమిని నేను సర్వే నిర్వహించుకొని హద్దులు ఏర్పాటు చేసుకుంటామని పెద్ద మనుష్యుల సమక్షంలో చెప్పి కాగితం వ్రాసి సంతకాలు కూడా పెట్టినాడని,కాని సర్వే చేయించుకోకుండా మళ్లీ అదే భూమిలోకి వెళ్లి వక్ఫ్ భూమిని దౌర్జన్యంగా దున్నుకొని, ఆక్రమించుకోవడానికి ప్రయత్నించుతున్నారని ఇట్టి భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మహమ్మద్ జబ్బార్,అహ్మద్,యాకూబ్,





షాకీర్,ఫరీద్,రహీం,రషీద్,మోయిన్,షరీఫ్,షకీల్,రఫిక్. రిజ్వానా,షబానా,రషీద,సుల్తానా తదితరులు పాల్గొన్నారు.

## కన్నెపెల్లి గ్రామంలో నూతన బోర్ పనులు ప్రారంభం



**మన సాక్షి గొంతుక జూన్ 14 (చెన్నూర్)**
చెన్నూర్ మండలం కన్నెపెల్లి గ్రామం లో మంచినీటికి గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్లడంతో, ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నూతన బోర్ పనులను ప్రారంభించారు. ఎన్నికల్లో హామీ మేరకు గ్రామంలో మంచినీటి ఎదటి నివారించేందుకు, ఎమ్మెల్యే వివేక్ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు నూతన బోర్ పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా గ్రామ యువ నాయకుడు జనగామ శ్రీనివాస్ మాట్లాడుతూ..మాకు మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు ఇట్టి విషం ను మేము అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్స అభ్యర్థి వివేక్ వెంకటస్వామి గారు చెప్పడం జరిగింది.నేను గెలిచిన తరువాత మీ గ్రామం లో తప్పకుండా తాగునీరు కోసం బోర్ వేయిస్తా అని ఈ గ్రామ ప్రజల కు హామీ ఇవ్వడం జరిగింది.అన్న మాటకు కట్టుబడి బోర్ వేయించన చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి గారికి మా గ్రామ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో చెన్నూర్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు హిమావంత్ రెడ్డి, సుశీల్ కుమార్,మాయ రమేష్, జనగామ శ్రీనివాస్,వేంకల గట్టు,అక్కెం బానయ్య,సాయి రవి కిరణ్, గ్రామ ప్రజలు మరియు కార్యకర్తలు తదితరులు పాలుగోన్నారు.

# ఆ కెనాల్‌కు పేరు పెడతాం.. మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి షాకింగ్ కామెంట్స్

**భద్రాద్రి కొత్తగూడెం:**
జిల్లాలోని ములకలపల్లి మండలం పూసగూడెం వద్ద సీతారామ ప్రాజెక్టు పంప్ హౌస్‌ను తెలంగాణ మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈరోజు(గురువారం) పరిశీలించారు. ఇరిగేషన్ శాఖ అధికారులతో రివ్యూ మీటింగ్..పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.

ఇరిగేషన్ ప్రాజెక్టులకు అన్యాయం: మంత్రి ఉత్తమ్

%6 నెలల్లో చాలా ప్రాజెక్టులు సందర్శించానని.. గత ప్రభుత్వంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు చాలా అన్యాయం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం రూ. 9వేల కోట్లు ఖర్చు పెట్టినా కూడా ఒక ఎకరానికి కూడా నీరు ఇవ్వలేదన్నారు. గత ప్రభుత్వం రీ డిజైన్ పేరుతో ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేసిందని ధ్వజమెత్తారు. ప్రాజెక్ట్ పూర్తి అయ్యాక సీతారామ ప్రాజెక్ట్ కెనాల్‌కు రాజీవ్ కెనాల్‌గా పేరు పెడతామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

ప్రజాధనాన్ని కేసీఆర్ దుర్వినియోగం చేశారు: భట్టి విక్రమార్క

%కేవలం రూ. 2654 కోట్లతో అయ్యే ప్రాజెక్టును రూ. 20,000 కోట్లు పెంచి ప్రజాధనాన్ని మాజీ సీఎం కేసీఆర్ దుర్వినియోగం చేశారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. గత ప్రభుత్వం రూ. 8000 కోట్లు ఖర్చుపెట్టి కూడా ఒక్క ఎకరాకు నీరు ఇవ్వలేదని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రివ్యూ చేసి ఈ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేయాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. పనులు త్వరిత గతిన పూర్తి చేయటానికి ఈ సమావేశం ఏర్పాటు చేశామన్నారు.ఆగస్ట్ 15వ తేదీలోగా ప్రాజెక్ట్ పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు.
పెండింగ్ ప్రాజెక్టలను పూర్తి చేస్తాం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరు మీద విచ్చల విడిగా డబ్బులు ఖర్చుపెట్టి ఒక్క ప్రాంతంలో కూడా నీరు ఇవ్వలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కానీ ఈ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేస్తుందని హామీ ఇచ్చారు. ఆగస్ట్ 15వ తేదీ నాటికి నల్గొండ, వైరా ప్రాంతాలకు లక్ష ఇరవై వేల ఎకరాలకు నీరు అందిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు.







## భారత్‌లో న్యాయబద్ధంగా ఎన్నికలు

**బారి, జూన్ 14:** భారత్‌లో ఇటీవలి ఎన్నికలు అత్యంత న్యాయంగా జరిగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ప్రతి అంచెలోనూ విస్తృత స్థాయి సాంకేతికత వినియోగంతో పూర్తి పారదర్శకతతో నిర్వహించారని తెలిపారు. తాను మరోసారి గెలవడం ప్రజాస్వామ్య ప్రపంచానికంతటికీ విజయంలాంటిదని అభివర్ణించారు. ఇటలీలోని అపూలియాలో జరుగుతున్న జి7 దేశాల కూటమి సదస్సులో శుక్రవారం ఆయన మాట్లాడారు. ఇది జి-7 కూటమి 50వ సమావేశం. ఆహ్వానిత దేశ హోదాలో హాజరైన మోదీ మాట్లాడుతూ.. సాంకేతికతలో గుత్తాధిపత్యం పోవాలని, ఫలితాలు అందరికీ అందాలని ఆకాంక్షించారు. సమ్మిళిత సమాజానికి పునాది వేసేందుకు, అసమానతలు రూపుమాపేందుకు ఇది అవసరమని పేర్కొన్నారు. కృత్రిమ మేధను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, సురక్షితంగా అందుబాటులోకి తెచ్చేందుకు అన్ని దేశాలతో కలిసి పనిచేస్తూనే ఉంటామని ప్రకటించారు.

## ఆరుగురిని బలిగొన్న 'ఓవర్‌టేక్'!

**మచిలీపట్నం/ జూన్ 14:** కృష్ణా జిల్లా కృత్తివెన్ను మండలం సీతనపల్లి వద్ద జాతీయ రహదారి-216పై శుక్రవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. మినీ వ్యాన్‌ను కంటైనర్ లారీ ఢీకొట్టడంతో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. ఐదుగురు తీవ్ర గాయాలతో ఆస్పత్రి పాలయ్యారు. వీరిలో ఒకరు ప్రాణాపాయస్థితిలో ఉన్నారు. పోలీసుల కథనం ప్రకారం.. అంబేడ్కర్ కోనసీమ జిల్లా తాళ్లరేవు ప్రాంతం నుంచి డ్రైవర్‌తో సహా పది మంది కూలీలు బంటుమిల్లి మండలం తుమ్మిడిలో చేపల ప్యాకింగ్ పట్టుబడి చేసేందుకు మినీ వ్యాన్‌లో శుక్రవారం రాత్రి 1.30 గంటలకు బయలుదేరారు. వీరు ప్రయాణిస్తున్న వాహనం ఉదయం 4-5 గంటల మధ్య శీతనపల్లి వద్ద ట్రాక్టర్‌ను ఓవర్‌టేక్ చేయబోయింది. ఆ ప్రయత్నంలో ట్రాక్టర్ వెనుక వైపు ఢీకొట్టి.. అదే వేగంతో ముందుకెళ్లి రోడ్డు మధ్యలో ఆగిపోయింది. సరిగ్గా ఆ సమయంలో ఎదురుగా వస్తున్న కంటైనర్ లారీ.. రెప్పపాటులో మినీవ్యాన్‌ను బలంగా ఢీకొట్టింది. లారీ, వ్యాన్ ముందుభాగాలు నుజ్జునుజ్జయ్యాయి. ఈ ప్రమాదంలో కోనసీమ జిల్లా ఉప్పలగుంట గ్రామానికి చెందిన పెదసింగు కనకరాజు (34), కాట్రేనికోన మండలం గద్దనపల్లికి చెందిన చింత లోవరాజు (32), మాగాపు నాగరాజు(26), కరప మండలానికి చెందిన వ్యాన్ డ్రైవర్ గాంధీ ధర్మవరప్రసాద్ (27), తమిళనాడు వేల్పూరుకు చెందిన లారీ డ్రైవర్ అయ్యప్పన్ జయరామన్(42) అక్కడికక్కడే మృతి చెందారు. ఉప్పలగుంట గ్రామానికి చెందిన రేవు భూషణం (26)ను ఆస్పత్రికి తరలిస్తుండగా మృతి చెందారు. ప్రమాదంలో కాకినాడ సమీప గొర్రిపూడికి చెందిన మేడిశెట్టి మహేషకుమార్, గద్దనపల్లికి చెందిన చింతా దుర్గప్రసాద్, ఉప్పలగుంటకు చెందిన రేవు జ్ఞానేశ్వరరావు, ఎస్.యానాంకు చెందిన మల్లాడి శ్రీకాంత్, సంగాని నాగేంద్రబాబు గాయాలపాలై మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వీరిలో నాగేంద్రబాబు పరిస్థితి విషమంగా ఉంది. క్షతగాత్రులను మంత్రి కొల్లు రవీంద్ర, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, కృష్ణా కలెక్టర్ డీకే బాలాజీ పరామర్శించారు. మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికీ రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వనున్నట్లు మంత్రి కొల్లు రవీంద్ర ప్రకటించారు.

## విశ్వంభరలో విలన్..
# కునాల్ కుమార్




మెగాస్టార్ చిరంజీవి హీరోగా నటిస్తున్న చిత్రం 'విశ్వంభర'. భారీ బడ్జెట్‌తో తెరకెక్కుతున్న ఈ సోషియో ఫ్యాంటసీ చిత్రానికి వశిష్ఠ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇంటర్వెల్ సమయంలో వచ్చే ఒక భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను కూడా చిత్ర యూనిట్ పూర్తి చేసింది. రామ్ లక్ష్మణ్ నేతృత్వంలో ఈ పోరాట సన్నివేశాలు చిత్రీకరించారు. అయితే, తాజాగా 'విశ్వంభర' విలన్ పాత్రలో కనిపించేది ఎవరో చిత్ర యూనిట్ తెలిపింది. తాజాగా డైరెక్టర్ వశిష్ఠ ఒక ఫోటో కూడా షేర్ చేశాడు. విశ్వంభరలో విలన్‌గా బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ ఎంట్రీ ఇచ్చాడు. ఆయన పేరును అధికారికంగా మేకర్స్ ప్రకటించారు. కునాల్ కపూర్ గతంలో నాగార్జున, నాని నటించిన దేవదాస్ చిత్రంలో ప్రత్యేక పాత్రలో నటించాడు. ఆ చిత్రం తర్వాత మళ్లీ ఇప్పుడు విశ్వంభరలో అడుగుపెట్టాడు. వాస్తవంగా ఈ చిత్రంలో విలన్‌గా నటించే ఛాన్స్ మొదట రానా దగ్గుబాటికి దక్కించి. అయితే, రానా తన తదుపరి చిత్రంలో నటించబోయే పాత్రకు కాస్త దగ్గరగా ఉండటంతో విశ్వంభరకు నో చెప్పాడని వార్తలు వచ్చాయి. దీంతో కునాల్ కపూర్‌కు ఆ ఛాన్స్ దక్కింది. ఇప్పటికే ఆయనతో కొన్ని సీన్స్ కూడా చిత్రీకరించారని సమాచారం. అమితాబ్ బచ్చన్ సోదరుడి కూతురు నైనా బచ్చన్‌ను కునాల్ వివాహం చేసుకున్నాడు. వచ్చే ఏడాది సంక్రాంతి సందర్భంగా జనవరి 10వ తేదీన విశ్వంభర విడుదల కానుంది. భారీ బడ్జెట్‌తో యువీ. క్రియేషన్స్ పతాకంపై విక్రమ్, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో త్రిష, అశికా రంగనాథ్ నటిస్తున్నారు. ఎంఎం కీరవాణి సంగీత దర్శకుడు.



## గ్రీన్ శారీలో
# వయ్యారాలు

నేహా శెట్టి గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు.. మెహబూబ సినిమాతో ఇండస్ట్రీకి పరిచయం అయ్యింది.. ఆ సినిమాతో నటిగా మంచి గుర్తింపు తెచ్చుకుంది.. ఆ తర్వాత డిజే టిల్లు సినిమాతో ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ అయ్యింది.. రీసెంట్ గా విశ్వక్ సేన్ తో గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా బ్లాక్ బాస్టర్ హిట్ టాక్‌ను అందుకుంది.. ఒకవైపు వరుస సినిమాలు ఉన్నా కూడా సోషల్ మీడియాలో మాత్రం యాక్టివ్‌గా ఉంటూ లేటెస్ట్ ఫోటోలను షేర్ చేస్తుంది.. తాజాగా అదిరిపోయే లుక్‌లో శారీ ఫోటోలను షేర్ చేసింది.. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి..డీజే టిల్లు సినిమాతో ఓవర్ నైట్ లో క్రేజ్ తెచ్చుకుంది నేహా శెట్టి. ఈ సినిమాలో రాధికా పాత్రలో అద్భుతంగా నటించింది. కుర్రకారును తన అందంతో కట్టిపడేసింది.. ఇప్పుడు వచ్చిన విశ్వక్ మూవీలో కూడా తన అందంతో ఆకట్టుకుంది.. ప్రస్తుతం ఆ సినిమా మంచి టాక్‌తో దూసుకుపోతుంది. ఇక తాజాగా గ్రీన్ శారీలో మెరిసిపోయింది.. ఆ ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతున్నాయి.. ఎంత అందంగా ఉన్నాయో ఓ లుక్ వేసుకోండి..





## భక్త కన్నప్ప టీజర్ విడుదల

మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తున్న బిగ్గెస్ట్ పాన్ ఇండియా మూవీ 'కన్నప్ప'.కలెక్షన్ కింగ్ మోహన్ బాబు ఈ సినిమాను 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ ,అవా ఎంటెర్టైన్మెంట్స్ బ్యానర్స్ పై ఎంతో ప్రతిష్టాత్మకంగా భారీ బడ్జెట్ తో నిర్మిస్తున్నారు.ఈ సినిమాను ముకేశ్ కుమార్ సింగ్ ఎంతో గ్రాండ్ గా తెరకెక్కిస్తున్నారు.మహాశివరాత్రి సందర్భంగా ఈ సినిమా నుంచి మంచు విష్ణు ఫస్ట్ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేయగా ఆపోస్టర్ కు ప్రేక్షకుల నుంచి మంచి రెస్పాన్స్ లభించింది.కన్నప్ప మూవీని పాన్ ఇండియా రేంజ్ లో భారీగా రిలీజ్ చేయనున్నారు.దీనితో పాన్ ఇండియా నటులను ఈ సినిమాలో ముఖ్య పాత్రలలో నటించేందుకు తీసుకున్నారు. ఈ సినిమాలో యంగ్ రెబల్ స్టార్ ప్రభాస్ ,అక్షయ్ కుమార్ ,మోహన్ లాల్ ,శివరాజ్ కుమార్ ,మోహన్ బాబు వంటి పాన్ ఇండియా స్టార్స్ నటిస్తున్నారు. దీనితో ఈ సినిమాపై ప్రేక్షకులలో భారీగా అంచనాలు పెరిగిపోయాయి. ఇదిలా ఉంటే రీసెంట్ గా ప్రభాస్ ఈ సినిమా షూటింగ్ లో జాయిన్ అయినట్లు మేకర్స్ ప్రకటించగా ఆ న్యూస్ బాగా వైరల్ అయ్యింది. ఈ సినిమాలో ప్రభాస్ పవర్ ఫుల్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. ఇదిలా ఉంటే ఈ సినిమా టీజర్ ను నేడు 2.58 గంటలకు ఈ సినిమా టీజర్ రిలీజ్ చేశారు.. ప్రస్తుతం ఈ టీజర్ వైరల్ అవుతున్నది..

## ఆహానా..
# హై రేంజ్ ఎక్స్‌పోజింగ్



అమితాబచ్చన్ తో కలిసి యుధ్ టెలివిజన్ సిరీస్ ద్వారా ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ కుమ్రా. ఈ అమ్మడు హిందీ లో పలు షార్ట్ ఫిల్మ్ ల్లో నటించింది. అంతే కాకుండా పలు టీవీ సిరీస్ ల్లో మరియు వెబ్ సిరీస్ ల్లో కూడా ప్రస్తుతం ఈఅమ్మడు నటిస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. 2013 లో టెలివిజన్ ద్వారా ఇండస్ట్రీలో అడుగు పెట్టిన ఈ అమ్మడు ఈ పదేళ్ల కాలంలోపలు షార్ట్ ఫిల్మ్స లో నటించింది. కానీ హీరోయిన్ గా మాత్రం ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో ఆఫర్లు రాలేదు. దాంతో ఈ అమ్మడు ఒక అడుగు ముందుకు వేసి అందాల ప్రదర్శణ మొదలు పెట్టినట్లుగా తెలుస్తుంది. . ఈ మధ్య కాలంలో ఈ అమ్మడు సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంది. 1.6 మిలియన్ ల ఫాలోవర్స్ ను ఇన్‌స్టా లో కలిగి ఉన్న ఈ అమ్మడు తాజాగా బికినీ షో చేసింది. ఈ స్థాయిలో బికినీ షో చేయడం ద్వారా ముద్దుగుమ్మ అందరి దృష్టిని ఆకర్షించింది. ఆ మధ్య ది యాక్సిడెంటల్ ప్రైమ్ మినిస్టర్ మూవీ లో ప్రియాంక గాంధీ పాత్ర లో నటించడం ద్వారా ఈ అమ్మడు అందరి దృష్టిని కర్షించింది. తాజా బికినీ ఫోటోలతో నెట్టింట వైరల్ అవుతోంది.



## జీరో సైజ్ అందాలు

ఉత్తరాదిన బుల్లి తెర స్టార్ గా గుర్తింపు దక్కించుకున్న ముద్దుగుమ్మ మౌనీ రాయ్. ఈ అమ్మడు నటించిన నాగిన్ తో పాటు ఎన్నో సీరియల్స్ సూపర్ హిట్ అయ్యాయి. ఈమె హిందీలో నటించిన కొన్ని సీరియల్స్ సౌత్ లో కూడా డబ్ అయ్యి టెలికాస్ట్ అవ్వడం వల్ల ఇక్కడ కూడా గుర్తింపు దక్కించుకుంది. ముఖ్యంగా ఈ అమ్మడికి బ్రహ్మాస్త్ర సినిమాలో లేడీ విలన్ గా చేయడం వల్ల పాన్ ఇండియా స్థాయిలో నటిగా మంచి గుర్తింపు దక్కింది అనడంలో సందేహం లేదు. హీరోయిన్ గా ఈ అమ్మడు మళ్లీ బిజీ అయ్యేంతగా ఆ సినిమా స్టార్‌డమ్ తెచ్చింది అనేది కొందరు విశ్లేషకుల మాట. ఈ అమ్మడు సినిమాలు మరియు టీవీ షోలతో మాత్రమే కాకుండా రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడంతో పాటు ఆకట్టుకునే స్కిన్ షో, ఔట్ ఫిట్ అందాల ఫోటో షూట్స్ ను షేర్ చేస్తూ ఉంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు బికినీ షో చేసింది. ఇంతకు ముందే ఈ అమ్మడు చాలా సన్నగా ఉండేది. ఈ మధ్య ఇంకా సన్నగా మారిందా అన్నట్లుగా ఈ ఫోటోలు ఉన్నాయి. ఈ ఫోటోల్లో నాగిని ముద్దుగుమ్మ మౌనీ రాయ్ జీరో సైజ్ అందాలు చూపిస్తూ కవ్విస్తుంది. ఈ ఫోటోలు నెటిజన్స్ చూపు తిప్పుకోనివ్వడం లేదు.

# డెజర్ట్.. అలాగే తినాలి



తెలుగు బిగ్ బాస్ ద్వారా పాపులారిటీని సొంతం చేసుకున్న ముద్దుగుమ్మ దివి. ఈ అమ్మడు ఈ మధ్య కాలంలో వరుసగా సినిమాలు, సిరీస్ ల్లో కనిపిస్తూ వస్తుంది. మరో వైపు సోషల్ మీడియాలో కూడా ఈమె అందాల ఆరబోత ఫోటోలు వైరల్ అవ్వడం మనం చూస్తూనే ఉన్నాం .. బాలీవుడ్ ముద్దుగుమ్మలకు ఏమాత్రం తగ్గకుండా ఈ అమ్మడు నెట్టింట సందడి చేస్తున్న విషయం తెల్సిందే. హీరోయిన్ గా దక్కాల్సిన ఆఫర్లు దక్కకున్నా కూడా ఈ అమ్మడు నిరుత్సాహ పడకుండా ప్రయత్నాలు చేస్తూ వచ్చే అవకాశాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తుంది. దివి అందాల ఆరబోత ఫోటోలు నెట్టింట రెగ్యులర్ గా వైరల్ అవుతూనే ఉంటాయి. అయితే ఈసారి దివి డెజర్ట్ తింటూ తీసుకున్న ఫోటోలు వైరల్ అవుతున్నాయి. ఏది ఎలా తినాలో అలాగే తినాలి అంటూ ఈ ఫోటోలకు కామెంట్ పెట్టింది. సాధారణంగా సెలబ్రిటీలు చాలా స్టైల్ గా, క్లాస్ గా తింటారు. ముఖ్యంగా బయటకు కనిపించిన సమయంలో స్పూన్స్ ని వినియోగిస్తూ తినడం మనం చూస్తూ ఉంటాం. కానీ ఈ అమ్మడు మాత్రం ఈ స్థాయిలో చేతులకు మరియు మొహానికి అంటే విధంగా తినడంతో అందరి చూపు తనవైపు తిప్పుకుంది. ఏదో ఒక విధంగా దివి ఫోటోలు నెట్టింట సందడి చేయడం రెగ్యులర్ గా మనం చూస్తూ ఉన్నాం. ఇంతకు ముందు నడుము నాభి అందాలను చూపించడం ద్వారా వార్తల్లో నిలిచిన ఈ అమ్మడు ఈసారి డెజర్ట్ తింటూ కూడా వార్తల్లో నిలిచింది. ఏంటి అమ్మడు ఆ తిండి అన్నట్లుగా నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు.